# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంపుటి :02 సంచిక :164 ఎడిటర్ వి.శ్రీనివాసరావు గురువారం సెప్టెంబర్ 04 2025


# కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి:



**-కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు**

**-కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదన్న కేటీఆర్**

**-సీబీఐ బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ గాంధీ చెబుతున్నారన్న కేటీఆర్**

**-రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శ**

కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీఆర్ఎస్ మీద కుట్ర చేస్తున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో కేటీఆర్ సమక్షంలో పినపాక నియోజకవర్గం, మణుగూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని అన్నారు.ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవని చెబుతున్నారని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్ సాగర్ వంటివి రోజుకు రెండు నింపవచ్చని ఆయన అన్నారు. కేసీఆర్ ఆ ప్రయత్నమే చేశారని చెప్పారు. అంతటి గొప్ప కాళేశ్వరం కట్టిన కేసీఆర్‌పై సీబీఐ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ అనేది బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ గాంధీ చెబుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శించారు.తెలంగాణ పచ్చబడుతుంటే కొందరి కళ్లు ఎర్రబడుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుపడుతుంటే, ప్రజలు అనుక్షణం కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటుంటే కొందరికి నచ్చడం లేదని అన్నారు. తెలంగాణలో దరిద్రం తాండవిస్తేనే తమ రాజకీయం సాగుతుందని కొంతమంది భావిస్తున్నారని విమర్శించారు

## కాళేశ్వరం అవినీతి నుండి దృష్టి మరల్చేందుకు

# కవిత రాజీనామా

**ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదని ప్రశ్న**



బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేయడంపై కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ స్పందించారు. ఆమె బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి కవిత అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు, గొర్రెల పంపిణీ, బర్రెల కొనుగోలు కుంభకోణాలపై సమగ్ర చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలు వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం కాలయాపన చేసిందని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం, ఫోన్ ట్యాపింగ్ కేసును ఎందుకు అప్పగించడం లేదని ఆయన ప్రశ్నించారు.

## కవిత ఇంకా వేరే విషయాలు మాట్లాడితే బాగుండేది:

**-రఘునందన్ రావు**



కవిత ప్రెస్‌మీట్‌లో కొత్తగా చెప్పిందేమీ లేదని, ఆమె ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని గుర్తు చేశారు.హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాల గురించి తాను మాట్లాడదల్చుకోలేదని అన్నారు. కవిత ప్రస్తావించిన మోకిల ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలని ఆయన కోరారు. జడ్పీ అధ్యక్షుడిగా తనను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పానని, కానీ ఆ రోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బంది పెట్టాలని చూసినట్లు కూడా గతంలోనే చెప్పానని అన్నారు.కవిత నేటి ప్రెస్ మీట్‌తో బీఆర్ఎస్ అవినీతి పునాదుల మీద విస్తరించినట్టు తేలిందని రఘునందన్ రావు అన్నారు. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుందని ఆయన వ్యాఖ్యానించారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావు చేసిన అక్రమాలపై బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.

# మీ గొడవల్లోకి నన్ను లాగొద్దు:



**కవిత ఆరోపణలపై రేవంత్ స్పందన**

**హరీశ్ వెనుక రేవంత్ ఉన్నారన్న కవిత**

**ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనుక తాను ఎందుకుంటానన్న రేవంత్**

**బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ అని వ్యాఖ్య**

బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య అంతర్గత పోరు ముదిరి ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులు చేసుకునే పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఒక కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అని, అవినీతి సొమ్ము పంపకాల విషయంలోనే ఆ పార్టీలో కుమ్ములాటలు జరుగుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. తనపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో బదులిచ్చారు.మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేములలో ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. హరీశ్ రావు, సంతోష్ రావుల వెనుక తాను ఉన్నానంటూ కవిత చేసిన ఆరోపణలను సీఎం ప్రస్తావించారు. "ప్రజలు తిరస్కరించిన వారి వెనుక నేను ఎందుకు ఉంటాను? నాకంత సమయం లేదు. మీ కుటుంబ గొడవల్లోకి మమ్మల్ని లాగకండి" అని ఆయన స్పష్టం చేశారు. తాను నాయకుడినని, తాను ముందు ఉంటానే కానీ వెనుక ఉండనని అన్నారు."గతంలో ఎంతోమందిని రాజకీయంగా అణచివేసి, అక్రమంగా జైళ్లకు పంపినవాళ్లే ఇప్పుడు కడుపులో కత్తులు పెట్టుకుని కొట్టుకుంటున్నారు. వాళ్లు చేసిన పాపం ఊరికే పోదు, కచ్చితంగా అనుభవించి తీరుతారు" అని రేవంత్ రెడ్డి అన్నారు. అవినీతి ద్వారా సంపాదించిన డబ్బును పంచుకోవడంలో తలెత్తిన విభేదాలే వారి మధ్య ఘర్షణలకు కారణమవుతున్నాయని ఆరోపించారు.

## కేసీఆర్ పక్కన కట్టప్పలాంటి వాడు..

# హరీశ్ రావు



**-టీడీపీ నుంచి కేసీఆర్ బయటకు వస్తుంటే వద్దన్నాడు: హరీశ్ రావుపై కవిత తీవ్ర వ్యాఖ్యలు**

బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ రావు, సంతోష్ రావు మేకవన్నె పులులు అని చెప్పినా కేసీఆర్ వినిపించుకోవడం లేదని కవిత అన్నారు. కేసీఆర్ పక్కన కట్టప్పలాంటి వాడు హరీశ్ రావు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నారని... అందుకే తనను పార్టీ నుంచి బయటపడేశారని మండిపడ్డారు. రేపు కేసీఆర్ కు, కేటీఆర్ కు కూడా ఇదే జరుగుతుందని హెచ్చరించారు. హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. హరీశ్ రావు ఒకానొక దశలో తన పక్కన ఎమ్మెల్యేలను పెట్టుకోవాలని చూశాడని ఆరోపించారు. 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు అడిషనల్ ఫండింగ్ ఇచ్చారని తెలిపారు. ఈ ఫండింగ్ వ్యవహారం అంతా తనకు స్పష్టంగా తెలుసని చెప్పారు. తెలంగాణ సమాజం అత్యున్నతంగా ఉండాలని 'బంగారు తెలంగాణ' నినాదాన్ని కేసీఆర్ తెచ్చారని... హరీశ్, సంతోష్ రావు ఇంట్లో బంగారం ఉంటే అది బంగారు తెలంగాణ కాదని అన్నారు. టీడీపీ నుంచి బయటకు వస్తుంటే కేసీఆర్ ను హరీశ్ ఆపే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆనాడు ఎమ్మెల్యే పదవికి, డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేస్తుంటే హరీశ్ వద్దన్నారని తెలిపారు.

# తమ పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేసిన వారిని అరెస్టు చేయాలి

## -వై ఎస్ ఆర్ సీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి

సిద్దవటం, మండల విలేఖరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండలంలోని పెద్దపల్లి రెవిన్యూ గ్రామలోని నాపొలంలో ట్రాన్స్ ఫార్మర్ ను అక్రమంగా ఏర్పాటు చేశారని తొలగించాలని వై ఎస్ ఆర్ సీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి తెలిపారు. సిద్దవటం మండలం లోని బాకరాపేటలో బుధవారం ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపల్లి రెవిన్యూ గ్రామంలోని నరవకాటి పల్లె కణం బావివద్ద ఉన్న సర్వేనెంబర్ 1090-4లో ఏర్పాటు చేసుకోవాల్సిన ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ స్తంభాలను పెద్దపల్లి రెవిన్యూ గ్రామంలోని బాకరాపేట గ్రామం లోని సర్వే నెంబర్ 858-2, 858-3 లోని తమ పొలంలో ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేసి తన



భూమిని కబ్జా చేసేందుకు ఒంటిమిట్ట లోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి గుర్రంపాటి మోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సిద్ధవటం రెవిన్యూ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకపోయినా ఒంటిమిట్ట విద్యాశాఖ అధికారులు మోహన్ రెడ్డికి అనుమతులు ఎలా ఇచ్చారని ఆమె ధ్వజమెత్తారు. అతనిపై సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. శృతి స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ మాట్లాడుతూ ఏకుల రాజేశ్వర్ రెడ్డి భూమిలో అక్రమంగా భూమిని కబ్జా చేసేందుకు విద్యుత్ స్తంభాలను ట్రాన్స్ఫారం ఏర్పాటుచేసిన గుర్రంపాటి మోహన్ రెడ్డి పై చర్యలు చేపట్టి అతని ఉద్యోగం నుంచి తొలగించి కేసు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి నాగలారపు అరుణ మాట్లాడుతూ రాజేశ్వర్ రెడ్డి కి జరిగింది అన్యాయమన్నారు. ఆమె భూమిలో ట్రాన్స్ఫార్మ్ ఏర్పాటు చేశారన్నారు. అలా చేయడం చట్టబద్ధంగా నేరమని ఆమె సిద్ధవటం ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్ కు అర్జీ ఇచ్చారన్నారు. ఈ విషయంపై తక్షణమే చర్యలు తీసుకుని న్యాయం చేయాలన్నారు. లేదంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అన్ని మహిళా సంఘాలతో కలిపి ధర్నా చేస్తామన్నారు. ఆమెకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని ఆమె అన్నారూ. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు మీనాక్షి, ఆయేషా, సుబ్బరత్నమ్మ, కరిమున్, మౌనిక పాల్గొన్నారు

# ప్రైవేట్ ఏజెంట్ల వేధింపుల నుండి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : - డాక్టర్ గుదే రాజారావు

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్): డాక్టర్ గుదే రాజారావు మాట్లాడుతూ ఆర్బిఐ( రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) రూల్స్ ప్రకారం ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటల మధ్య మాత్రమే రికవరీ ఏజెంట్లు సంప్రదించాలిఏజెంట్లు మిమ్మల్ని లేదా మీ కుటుంబాన్ని బెదిరించడం, దూషించడం చట్ట ప్రకారం శిక్షార్హం,కోర్టు ఉత్తర్వులు లేకుండా మీ ఆస్తులను జప్తు చేయకూడదు.వేధింపులు ఎదురైతే, వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు, బ్యాంకుకు ఫిర్యాదు చేయవచ్చు లేదా (ఆర్.బి.ఐ)కి( రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కంప్లైంట్ ఇవ్వవచ్చు,అప్పు తిరిగి చెల్లించలేకపోవడం నేరం




కాదు,అది ఒక సివిల్ వివాదం మాత్రమే. ఫైనాన్స్ ప్రైవేట్ బ్యాంకుల రిక్వెరి ఏజెంట్లు ప్రజలను ఇబ్బంది పెట్టె చర్యలు మానుకోవాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



బాపట్ల, (శుభోదయం న్యూస్): బాపట్ల జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్న జనసేన పార్టీ సీనియర్ బీసీ రాష్ట్ర నాయకులు చిరంజీవులు నరసింహారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక బాపట్ల జిల్లాలోనే కాకుండా రాష్ట్రం మొత్తం పెద్ద ఎత్తున కులమతాలకు అతీతంగా అందరూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు, అందులో మా బీసీ నేతలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని భారీగా జరపడం అనేది చాలా సంతోషదాయకమన్నారు, రాబోయే రోజుల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బీసీలను గుర్తించి పార్టీలో బీసీలకు నామినేట్ పోస్టులకు ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వాములవారి 93వ ఆరాధన మహోత్సవం...

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఈరోజు జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి కుమార్తె శ్రీ వీరనారాయణమ్మ సంతతిలో ఐదవ తరం తొమ్మిదవ మఠాధిపతులు
శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వాములవారి 93 వ ఆరాధన మహోత్సవం మరియు ద్వార పూజ కార్యక్రమాలు చేసిన పూర్వపు మఠాధిపతులు పూజ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి జ్యేష్ట పుత్రుడు శ్రీ వెంకటాద్రి స్వాములవారు , మూడవ కుమారుడు శ్రీ వీరంభట్లయ్య స్వామి వారు మరియు మఠం ఆస్థాన సిద్ధాంతాలు మరియు పురోహితులు మరియు స్వామివారి శిష్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో భాగంగా శాసన సభ్యులు, హాస్పిటల్ సూపరింటెండెంట్ వద్ద నుంచి ఇన్ పేషెంట్స్ వివరాలు, డాగ్ మరియు స్నేక్ బైట్స్ కు సంబందించి వారికీ ఏవిధమైన చికిత్స అందుతుంది, డాక్టర్స్ పనితీరు మొదలగు వాటిపై సమీక్ష జరిపారు,హాస్పిటల్ కి వచ్చే పేషెంట్స్ విషయంలో వారికీ అందించే వైద్యం మాత్రం త్వరతగతిన అందించాలని ఫ్రెండ్లీ డాక్టర్స్ గా ఉండాలని సూచించారు, అలాగే ఆసుపత్రికి వచ్చేటటువంటి పేషెంట్లకు 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండేలాగా నిరంతరం కృషి చేయాలని నిర్లక్ష్యం చేస్తే సహించబోని ఎమ్మెల్యే సూచించారుఈ కార్యక్రమంలో మండల, పట్టణ కూటమి నాయకులు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలో 26 వార్డులో 25 లక్షల 50 వేల రూపాయలతో వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్,మున్సిపల్ చైర్పర్సన్ తోపాటు కౌన్సిలర్లు కూటమి నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన..తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)
అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ,గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, సదువు మల్లేష్ , సీనియర్ నాయకులు దాసు యాదవ్,కొల్లూరి యాదగిరి,సత్యనారాయణ,కొండకళ్ళ రవీందర్, కాలనీ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# అటవీ జంతువుల వేటాడిన వారిపై కఠిన చర్యలు తప్పవు

## -డక్కిలి డిఆర్ఓ ప్రతాప్ రెడ్డి

వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇన్చార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): డక్కిలి మండలం తిరుపతి జిల్లా మనుషులలో రోజురోజుకు మానవత్వం నశించిపోతుంది. నోరులేని మూగా జంతువులు త్రాగే నీటిలో కరెంటు పెట్టి చంపి మాంసాని విక్రవిస్తున్నారు. వివరాలకెళ్తే .తిరుపతి జిల్లా డక్కిలి మండలం ఆల్తూరుపాడు బీట్ పరిధిలో ని లింగసముద్రం అటవీ ప్రాంతంలో అడవి ఆవులను ఈగ కోటయ్య అనే వ్యక్తి విద్యుత్ తీగలు తీసి వాటిని జంతువులు త్రాగే నీటిలో వేసి ఆవులను చంపడన్న సమాచారం మేరకు డక్కిలి ఫారెస్ట్ అధికారి డిఆర్ఓ ప్రతాప్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి



చేరుకోగా ఈగ కోటయ్య తప్పించుకుని పారిపోగా అక్కడ అటవి జంతువులను వేటాడటానికి ఉపయోగించిన విద్యుత్ వైర్లును స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా డక్కిలి ఫారెస్ట్ అధికారి డిఆర్ఓ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డక్కిలి మండల పరిధిలో 60 వేల హెక్టార్ల ఉన్నటువంటి రిజర్వ్ ఫారెస్ట్ దొంత ఆవులు ఒక్కొక్క మందలో 200 నుండి 250ఆవులు ఉంటాయని ఇవి సుమారు 20మందలు రికార్డ్స్ ప్రకారం ఉన్నవి ఈ తరచుగా అడవిలో ఉండి అడవిలో మేస్తూ అప్పుడప్పుడు నీటి కోసం సమీప గ్రామాల్లోకి వస్తుంటాయి ఈ ఆవులు గ్రామాలు ఉండే గ్రామ ప్రజలు పెంపుడు ఆవులు కాదు ఇవి పూర్తిగా అడవి జంతువులు వీటిని గ్రామాలలోని కొంతమంది వ్యక్తులు గోమాతగా కొలిచే అడవి జాతికి చెందిన దొంత ఆవులను కరెంటు తీసి చంపడం చాలా నేరం అని,అలాంటి వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.మండల చుట్టుపక్కల గ్రామాలలో ప్రజలు తమ బాధ్యతగా తీసుకొని ఇలాంటి పనులు చేస్తున్న వ్యక్తుల గురించి మా అటవీ అధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గార్డ్ పెంచలయ్య,మరియు ఫారెస్ట్ బీట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

త్రిపురాంతకం మండల రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్): త్రిపురాంతకం మండలంలోని మిరియంపల్లి మరియు కంకణానపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి




తెలుసుకున్నారు. పంట వేసిన ప్రతి రైతు పంటల నమోదు తప్పనిసరిగా చేపించుకోవాలని చెప్పారు. పంట నమోదు చేసుకున్న వారికే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏదైనా నష్టం వాటిల్లితే ప్రభుత్వం ద్వారా వచ్చే ఇన్పుట్ సబ్సిడీలకు అర్హులని తెలిపారు.అలాగే మిరియంపల్లి గ్రామంలో ఆముదం, మొక్కజొన్న పంటలను పరిశీలించటం జరిగింది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగులను గమనించారు కత్తెర పురుగు నివారణకు ముందస్తు చర్యగా మొవ్వులో కార్బోఫ్యూరాన్ గుళికలు వేసుకుంటే కొంత వరుకు పురుగు ఉధృతి తగ్గించు కోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్, బ్రాహ్మయ్య మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

# జంగాల పల్లెలో వినాయక స్వామి ప్రసాదం లడ్డు...

## -53 వేలకు దక్కించుకున్న పల్లెవల్లేశ్వర్ రెడ్డి

సిద్ధవటం, మండల విలేఖరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో ఏడు రోజులపాటు వినాయక స్వామి పూజలు నిర్వహించి లడ్డూ వేలం పాటను 53 వేలకు పల్లె ఎల్లారెడ్డి, మనవడు పల్లె వల్లేశ్వర్ రెడ్డి పోటాపోటీగా స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అనంతరం వైభవంగా వినాయక విగ్రహానికి నిమజ్జనం ఏర్పాట్లు చేసి దారి పొడవున చెక్కభజనలు బాణాసంచాలు పేలుస్తూ ఘనంగా పెన్నా నదిలో నిమజ్జనం



చేశారు మునుపు వినాయక భక్తులందరికీ గ్రామంలో వచ్చిన వారందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జంగాలపల్లె వినాయక కమిటీ,వినాయక భక్తులు ప్రజలు పాల్గొన్నారు

# మృత్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలో ఈరోజు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి పోతిరెడ్డి నాగార్జున రెడ్డి .పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల గ్రామం12 వార్డు వార్డుకు వార్డుకు చెందిన . పొదిలి మహబూబ్ బాషా (డ్రైవర్) ఈరోజు తెల్లవారుజామున. గుండెపోటుతో తన ఇంట్లోనే మరణించడం జరిగింది ఈ వార్త తెలిసిన వెంటనే వారి హార్థిక దేహాన్ని సందర్శించి . నివాళులు అర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ పొదిలి కుటుంబానికి చెందిన అన్నదమ్ములందరూ మొదటినుంచి నాకు అత్యంత ఆప్తులని. మహబూబ్ బాషా హఠాత్తుగా చనిపోవడం చాలా బాధాకరమని భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ఆయన అన్నారు.

# అనిల్ గౌడ్, శైలజ దంపతులచే అన్న ప్రసాద కార్యక్రమం

## -చంద్రవెల్లి గ్రామంలో రామగోని గంగాధర్ గౌడ్ దంపతులు ఏర్పాటు చేసినటువంటి గణపతి నవరాత్రి ఉత్సవాలు

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3 : బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామంలో అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి దేవాలయంలో వినాయక నవరాత్రులను గతంలో మెదటి సారి రామగోని గంగాధర్ గౌడ్ ఏర్పాటుచేశారు తదనంతరము ప్రతి ఏడు వినాయక నవరాత్రుల అంగరంగ వైభవంగాఅన్నపూర్ణ సహిత సోమేశ్వర దేవాలయ కమిటీ, సేవకుల నవరాత్రుల వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి 108 రకాల నైవేద్యలను సమర్పించారు, వీటితోపాటు తొమ్మిది రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమన్ని చేపడుతున్నారు. ఈ రోజు ఎనిమిదోవ సందర్భంగా రామగోని గంగాధర్ గౌడ్ కుమారుడు అనిల్ గౌడ్,శైలజ దంపతులచే అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి అశోక్ గౌడ్, గోడిశాల కిషన్ గౌడ్, గడ్డం సుదీర్ గౌడ్, గోడిశాల చంద్ర శేఖర్ గౌడ్, గట్టు లక్ష్మి నారాయణ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రామగోని శైలజ,ఉమారాణి మాట్లాడుతూ సోమేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం పాల్గొనడం ఎంతో ఆనందంగా అన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన, ఆసుపత్రికి వెళ్లే రోడ్డు ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె దవాఖాన కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. రహదారి నుండి ఆసుపత్రికి వచ్చే అటాచ్ రోడ్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరమ్మత్తులు చేయాలని తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనలకు లోబడి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు, మందుల నిల్వలు, వార్డులను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా అనేక చర్యలు చేపడుతుందని, అన్ని ప్రభుత్వ విద్య సంస్థలను అభివృద్ధి చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం మీద 24 గంటలు జపం చేసుడు తప్ప కాంగ్రెస్ నాయకులు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు.

## -బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం మీద టైంపాస్ చేస్తుంటే ఒక పక్క రైతులకు యూరియా దొరకక హరిగోశ పడుతున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 600 రోజుల్లో 600ల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు..ఒక్క ఏమ్మెల్యే కానీ ఎంపీ కానీ మంత్రి కానీ రైతల గురించి పట్టించుకున్న నాథుడే లేడు.వాళ్లకి ఇస్తానటువంటి రైతు భీమా గాని రైతు బంధు గాని అని ఊసేలేదు..కేవలం 24 గంటలు కాళేశ్వరం జపం చేసుడు తప్ప మీరు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు మీకు దమ్ముంటే ఆర్ ఎఫ్ సి ఎల్ లో యూరియా షార్ట్ ఏజ్ ఎందుకు వచ్చింది కనుక్కోండి , టెక్నీషియన్లు రిపేరుకు వస్తే కూడ ,చెయ్యనియకుండ అడ్డుకున్నది ఎవ్వరు ,రైతుల శ్రేయస్సు పట్టదు కాంగ్రేస్ ప్రభుత్వం నకు, కాంగ్రేస్ నాయకులకు, రైతులపట్ల,ప్రజల పట్ల వ్యవసాయం పట్ల చిత్తశుద్ధి లేని ఇందిరమ్మ ప్రభుత్వం... ఫ్యాక్టరీని పునరుద్ధరించండి యూరియా షార్టేజ్ రాకుండా జాగ్రత్తలు తీసుకొండి లేకపోతే రైతులందరూ ఏకమై బుద్ధి చెప్తారు..



# గిరిజన మహిళా మంత్రి అంటే అంత చులకనా

## -ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ -కర్రీ నాగేంద్ర బాబు

మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత అన్ని కులాలకు న్యాయం చేసి ఆదివాసీ మహిళాకి రాష్ట్ర మంత్రివర్గంలోని గిరిజన మహిళా మంత్రి గా సీతక్క అవకాశం రావడం పట్ల బీజేపీ నాయకుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు రాష్ట్ర క్యాబినెట్ లో మావోయిస్టు లకు అవకాశం కల్పించారు అనే వాక్యాల పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. నిత్యం ప్రజా సేవలో వుంటూ అనునిత్యం ప్రతిక్షణం ప్రజాహితం అయ్యి నిత్యం ప్రజా సంక్షేమమే ధ్యేయం గా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు ఒక ఆదివాసీ గిరిజన సమాజం నుండి వచ్చిన మహిళను బీజేపీ నేతలు వ్యక్తిగతంగా దూషించడం చూస్తే వారికి గిరిజనుల పట్ల, మహిళల పట్ల బీజేపీకున్న చులకన భావాన్ని స్పష్టం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలతో రాష్ట్ర కేబినెట్‌ను అవమానించడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు ఉన్న హక్కులను కూడా ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఒక ఆదివాసీ గిరిజన మహిళా మంత్రిగా ప్రజలకు సేవ చేస్తున్న సీతక్కని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు కానీ, ఆమె సేవను తక్కువ చేసి మాట్లాడడం, ఆమెను అవమానించడం అత్యంత హేయమైన చర్య అని ఈ తరహా రాజకీయాలు ప్రజాస్వామ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని అన్నారు. గతంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగం కాని వ్యక్తులు సైతం, ఇప్పుడు ప్రజాజీవితంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనను గౌరవించాలని అంతేగాని వారి గతాన్ని తవ్వి, వారిని అవమానపర్చడం, రాజకీయం చేయడం ఒక బాధ్యత గల రాజకీయ నాయకుడి లక్షణం కాదని ఆగ్రహం వ్యక్తం చేసారు. బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, తక్షణమే సీతక్క క్షమాపణ చెప్పి భవిష్యత్తులో



ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని డిమాండ్ చేసారు.

# కోమటిపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3:– మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని కోమట్పల్లి ఎక్కాల్దేవ్ బండ దగ్గర జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.గుర్తు తెలియని వాహనం ఢీకోని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.పోలీసుల కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.హెడ్ కానిస్టేబుల్ విజయ ప్రభాకర్ పెట్రోల్ కార్ డ్రైవర్ ప్రశాంత్‌తో కలిసి విధుల్లో ఉన్న సమయంలో బుధవారం తెల్లవారుజామున సుమారు 3:56 గంటల సమయంలో అజయ్ అనే వ్యక్తి డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాడు.వెంటనే సంఘటన స్థలానికి చేరుకోగా,సుమారు 40 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సులో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాలవల్ల అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించామన్నారు.మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజ్ తెలిపారు.





# దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేద్దాం

## -ఆర్. కిషోర్ చేతుల మీదుగా గోడ పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 3: వచ్చేనెల 19న హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం సలహాదారులు ఆర్. కిషోర్ అన్నారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తాలోని కిషోర్ కార్యాలయంలో, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ తో కలిసి గోడ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్. కిషోర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో వచ్చే నెల 19న రవీంద్ర భారతిలో రాష్ట్ర 10వ మహాసభలను నిర్వహిస్తున్నమని రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందిన్నె పాఠశలను సందర్శించిన విద్యాశాఖ అధికారి!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి – రమేష్ (శుభోదయం న్యూస్) : కేటీదొడ్డి మండలం నందిన్నె జడ్పీ హెచ్ ఎస్ కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు బుధవారం సందర్శించారు. ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇచ్చిన టెక్స్ట్ బుక్స్, నోట్బుక్స్, వర్క్ బుక్స్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.ఎఫ్ఎ–1 మార్కులను కూడా ఆన్లైన్లో ఎంట్రీ చేయాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం వంటలు చేయాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులు ఎవరు కూడా కాటన్ సీడ్ పత్తికి పోకూడదు అని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు తెలియజేశారు అదే విదంగా ఎవరు అయినా విద్యార్థులు కాటన్ సీడ్ పత్తి పొలాలకు పోయినట్లయితే విద్యార్థి తల్లిదండ్రులపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యుడు విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.



# చెడు వర్షాలకు పాడైపోయిన పంటలకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

## కేంద్ర ప్రభుత్వాన్నికి అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు డిమాండ్

కొనిజర్ల, రిపోర్టర్ – నవీన్ (శుభోదయం న్యూస్): పత్తిపై ఆత్మహత్య చేసుకున్న రైతంగానికి 25 లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలని భారత ప్రధాని గారికి రామ నర్సయ్య నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా వినతి పత్రం పంపడం జరిగింది ఈ క్రింద డిమాండ్లతో

పత్తిపై 11% దిగుమతి సుంకాని రద్దు చేయాలని పత్తి రైతు ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబానికి 25 లక్ష రూపాయలు నష్టపరియాలు ఇవ్వాలని అన్ని పంటలకు ఎమ్మెస్ మద్దతు ధర ప్రకటించాలని భారతదేశంలో రైతంగానికి సంపూర్ణ రుణమాఫీ చేయాలనిస్వామినాథ సిఫార్సు ప్రకారం మద్దతు ధర చెల్లించాలని అధిక వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం. అఖిలపక్షల రైతు సంఘాలు నాయకులు పాల్గొన్నారు పాశం అప్పారావు, కంప సాటి వెంకన్న,పటాన్ కాసింఖాన్, గూగులోతు శివ,కోయడ లక్ష్మీనారాయణ,బల్లి కోటయ్య,శోభన్ బాబు,తడకమళ్ళ వెంకన్న, రామకృష్ణ,ముత్తయ్య, సలీం,సుగుణ,నాగులమేర, నాయకులు రైతులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3:– మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో వడ్ల శోభారాణికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వార్డు అధికారులు బుధవారం నాడు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేద ప్రజలు నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను నిరుపేద ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా నిర్మించుకోవాలన్నారు.ఇలాంటి అవకాశం మరోమారు రాదని ప్రతి ఇందిరమ్మ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శిరీష, మున్సిపల్ అధికారులు శ్రీనివాస్,నవీన్, వెంకటస్వామి,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి వెంకటేష్,చింతల స్వామి,ఎర్రం ఆంజనేయులు,ఎర్రగొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 13 న జాతీయ లోక్ అదాలత్

## -నిర్వహణ ఏర్పాట్లు సమన్వయం చేసుకోవాలి -సమావేశంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్ శిరీష

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):సెప్టెంబర్ 13 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా,పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిరహించారు.ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయం తో పని చేయాలని సూచించారు.లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకిఅవగాహన కల్పించాలనిఆదేశించారు.ఈ కార్యక్రమంలో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్,రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట,వలిగొండ, అడ్డగుడూరు ఎస్ఐ లు నాగరాజు, యుగేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# రైల్వే డబ్లింగ్ లైన్ విస్తరణ భూ సేకరణ పనులను పరిశీలించిన ఆర్డీఓ రమాదేవి

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3:- ముద్కేడ్%-%మెడ్చల్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ పరిధిలో భూసేకరణ పనులను బుధవారం నాడు మెదక్ ఆర్డీవో రమాదేవి,మండల తహసిల్దార్ రజనీకుమారి రైల్వే ఇంజనీర్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వే అధికారులు స్థానిక రెవెన్యూ సిబ్బందిని భూసేకరణ పనులు వేగవంతం చేయాలని తెలిపారు.రైల్వే ట్రాక్ విస్తరణతో రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని,రాబోయే రోజుల్లో ప్రజలకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.రైల్వే ప్రాజెక్టు భూసేకరణ పనులు సాఫీగా సాగడానికి అవసరమైన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.రైల్వే ఇంజనీర్ మాట్లాడుతూ ఈ డబ్లింగ్ లైన్ పూర్తయితే రైల్వే రవాణా సమయం తగ్గుతుందని,సరుకు రవాణా,ప్రయాణికుల రవాణా రెండింటికీ ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఆమె వెంట మండల తహసిల్దార్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

## -త్వరలో సీఎం చేతుల మీదుగా ప్రారంభం

పటాన్చెరు: (శుభోదయం న్యూస్)
ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరులో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణాలలో శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితెలిపారు.బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 16 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు ఆడిటోరియం,రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఇంజనీరింగ్ బిల్డింగ్ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏకీకృత భవనంలో సేవలు అందించేలా పంచాయతీరాజ్,నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి,గ్రామీణ నీటిపారుదల శాఖల కార్యాలయాల కోసం రెండు కోట్ల రూపాయలతో జి ప్లస్ వన్ పద్ధతిలో ఐదువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపడుతున్న భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట ఒకే భవనంలో ప్రజలకు సేవలు అందిస్తాయని తెలిపారు.16 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు ఆడిటోరియం నిర్మాణ పనులను ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు.నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నియోజకవర్గ స్థాయిలో సభలు,సమావేశాలు,సమీక్ష సమావేశాలు,సదస్సులు నిర్వహించుకునేందుకు వీలుగా రెండు అంతస్తులో ఆధునిక వసతులతో ఆడిటోరియం నిర్మిస్తున్నామని తెలిపారు. ఆడిటోరియం ఎదురుగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.గౌతమ్ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అనుగుణంగా నూతన భవనం



నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.వచ్చే నెల రోజుల్లోగా ఆడిటోరియం, ఇంజనీరింగ్ భవనం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈ సురేష్, నీటిపారుదల శాఖ డి ఈ రామస్వామి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్,. డిఈ కృష్ణవేణి, ఏఈ శివకుమార్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట రోడ్ల పునరుద్ధరణకు బిజెపి నాయకులు ఎంపీకి వినతి పత్రం

రామాయంపేట, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3:- మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పలు గ్రామాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి.కొన్నిచోట్ల ఇళ్లు కూలిపోవడం జరిగింది.ముఖ్యంగా కాట్రియాల గ్రామం నుండి పర్వతాపూర్, కిషన్ తాండా,గంగ్య తాండా, లఖ్యా తాండాకు వెళ్లే రహదారి మరియు లక్ష్మాపూర్ నుండి రైల్వే స్టేషన్ వెళ్లే దారి పూర్తిగా ధ్వంసమైంది.ఈ రోడ్లు పునరుద్ధరించడానికి ఇప్పటివరకు



చర్యలు తీసుకోకపోవడంతో బుధవారం నాడు రామాయంపేట మండల బిజెపి అధ్యక్షుడు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు కు వినతిపత్రం సమర్పించారు.ఈ విషయమై ఎంపీ రఘునందన్ రావు వెంటనే స్పందించి మెదక్ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి,ఇప్పటికే విడుదలైన నిధులను వెంటనే వినియోగించి రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో బాలరాజ్.కాసుల స్వామి,నాగరాజ్.రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

## -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో వైకుంఠ రథాన్ని అందజేశారు.మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి సొంత నిధులతో నూతన బస్ స్టాప్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల అవసరాలు తీర్చడం,అభివృద్ధి పనులు చేయడం మా ప్రధాన లక్ష్యం అని అన్నారు.వైకుంఠ రథాన్ని అందజేయడం ద్వారా గ్రామ ప్రజలకు కష్ట సమయాల్లో అండగా నిలుస్తుంది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, కానుకుంట గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు తన సొంత నిధులతో నూతన బస్ స్టాప్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రజల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్,వెంకటేష్ గౌడ్,దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,తుపాకులరాజు,మంగయ్య ముద్రిక చారి,క్యాతం బాల్రెడ్డి, చౌదరి శ్రీనివాస్ రెడ్డి,కొండల్ రెడ్డి,దామోదర్ రెడ్డి,పద్మా రెడ్డి,విశాల్ గౌడ్,భార్గవ్ చారి,శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు,మంగయ్య,



గోపాల్,మహేష్,వెంకటేష్, కాంతారావు,యాదయ్య, సత్తయ్య,ప్రకాష్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అరూరులో గణేష్ యూత్ సభ్యులకు విరాళం అందజేత




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో కెనరా బ్యాంకు దగ్గర గణేష్ యూత్ సభ్యులకు సొంత నిధులుతో రూ.5000/ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళం అందజేసినారు.గణేష్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,మరియు గణేష్ యూత్ సభ్యులు జాడ నవీన్, చిలకమర్రి శ్రీను, రెబ్బాస్ నరేష్, బుర్ర శ్రీకర్,తుమ్మల మురళి, నరసింహచారి, సాయిబాబ,బుర్ర మల్లేశం, రాజు బత్తిని,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.యూత్ సభ్యులు మీడియా ద్వారా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కాంగ్రెస్ నేతల నివాళులు

గుమ్మడిదల: (శుభోదయం న్యూస్)
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజా ప్రియ నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ,
ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేసిన మహానేత వైఎస్సార్,రైతు బంధు,పేదల పాలిట దేవుడు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో ఆయన కోట్లాది ప్రజల జీవితాలను మార్చారు.అలాంటి ప్రజానాయకుడినిస్మరించుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు.
వైఎస్సార్ అందించిన సేవలు ఎప్పటికీ మరవలేనివి.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల కోసం కృషి చేస్తామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, బొంతపల్లి మాజీ ఎంపీటీసీ నాగేందర్ గౌడ్ , దోమడుగు మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, అన్నారం మాజీ సర్పంచ్ జయశంకర్ గౌడ్,గుమ్మడిదల మాజీ సర్పంచ్, జయశంకర్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనాడు రిపోర్టర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):వలిగొండ మండల ఈనాడు రిపోర్టర్ మైసయ్యకు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స అయినందున బుధవారం వలిగొండలో ని ఆయన నివాసానికి వచ్చి పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ సూరకంటి వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు పడమటి మమత,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,వలిగొండ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, బలుగురి నరేష్,మన్నెం ప్రకాష్ రెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, పోలేపాక సత్యనారాయణ, కృష్ణ, కాశమల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన గణపతి ని దర్శించుకున్న అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ



రామగుండం మండలం,రిపోర్టర్- (శుభోదయం న్యూస్): నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన గణపతి వద్ద నిర్వహించిన పూజలో పాల్గొన్న అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణ శ్రీ . అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణపతి నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

## -నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఎసిపి వెంకటేశ్వర్లు

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3 : జైపూర్

గణపతి నవరాత్రి ఉత్సవాలను జైపూర్ డివిజన్ వ్యాప్తంగా ముఖ్యంగా మండలాలలో ప్రశాంత వాతావరణంలో జరగడానికి గణపతి మండపాల కమిటీ సభ్యులు, యువతతో నేరుగా మాట్లాడుతూ పోలీసు ప్రజలసత్సమండాలను మెరుగుపరచడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. జైపూర్, చెన్నూర్, కోటపల్లి,పట్టణ కేంద్రంలోని పలు ప్రధాన గణపతి మండపాలను ఎసిపి ప్రత్యేకంగా దర్శించి పూజా కార్యక్రమాల నిర్వహించి గణనాథుని సేవలో పాల్గొన్నారు. ముఖ్యంగా కోటపల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలి, కాలనీలు గణపతి మండపాలలో దర్శించి గణపతి మండప కమిటీ సభ్యులతో నేరుగా మాట్లాడి నిమజ్జనాన్ని కేటాయించిన సమయంలో పూర్తి చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు చెన్నూర్ కేంద్రంలోని జామా మజీద్ ప్రాంతాన్ని పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. దాదాపు రెండు మండలాలలోని ప్రధానమైన గణపతి మండపాలను దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.నిమర్జనం ఉత్సవాలలో ఎలాంటి డీజే లకు లేజర్ లైట్ లకు, పేపర్ చల్లె యంత్రాలకు అనుమతి లేదని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.



# భారత సెమీకండక్టర్ మిషన్‌లో చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ భాగస్వామం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): భారతదేశపు తొలి స్వదేశీ సెమీకండక్టర్ చిప్ రూపకల్పనలో చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కీలక పాత్ర పోషించింది. వీఎల్ఎస్ఐ డిజైన్ మరియు అధునాతన చిప్ అభివృద్ధి రంగంలో తన నైపుణ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రానిక్స్ మరియు ఐటి మంత్రిత్వ శాఖ , సి బి ఐ టి ను దేశంలోని సెమీకండక్టర్ మిషన్‌లో భాగస్వామ్య సంస్థగా ఎంపిక చేసింది.

సెమీకాన్ ఇండియా 2025లో సిబిఐటి మరియు ఉస్మానియా యూనివర్సిటీ తయారు చేసిన చిప్ ప్రదర్శన...

సెప్టెంబర్ 2న న్యూఢిల్లీ లో జరిగిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో, కేంద్ర మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి అందజేసిన “చిప్స్ కోల్లెజ్”లో సిబిఐటి రూపొందించిన చిప్ కూడా ప్రదర్శించబడింది. ఈ ప్రదర్శన భారతదేశం సెమీకండక్టర్ రూపకల్పన మరియు తయారీలో ఆత్మనిర్భరత దిశగా చేసిన కృషిని ప్రతిబింబిస్తుంది. ఈ ప్రాజెక్ట్, “హై-రిజల్యూషన్

ఎ డి పి ఎల్ ఎల్ కోసం సిలికాన్-నిరూపితమైన ఐ పి కోర్ డిజైన్, ఫాబ్రికేషన్ మరియు డెవలప్‌మెంట్” ఎమ్ ఐ ఈ టి వై యొక్క చిప్స్ తో స్టార్టప్ ప్రోగ్రామ్ ద్వారా నిధులు పొంది, ఒస్మానియా యూనివర్సిటీతో కలిసి విజయవంతంగా అమలైంది.

నాయకత్వం మరియు బృందానికి అభినందనలు




సిబిఐటి అధ్యక్షులు శ్రీ ఎన్. సుభాష్ మరియు ఇతర బోర్డు సభ్యులు బృందాన్ని అభినందిస్తూ, ఈ విజయం సిబిఐటికి గర్వకారణమని, అలాగే విఎల్ఎస్ఐ మరియు సెమీకండక్టర్ టెక్నాలజీలో మరింత పురోగతి సాధించేందుకు సంస్థ మరిన్ని పరిశోధనా అవకాశాలు, మద్దతు అందిస్తుందని హామీ ఇచ్చారు.

సిబిఐటి ప్రిన్సిపాల్ ప్రొ. సి.వి. నరసింహులు కూడా ఈ ప్రాజెక్ట్ విజయంపై బృందాన్ని అభినందిస్తూ, ఇది ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఒక పెద్ద అడుగు అని పేర్కొన్నారు.

ఈ విజయవంతమైన బృందంలో:

డా. మొహమ్మద్ జియౌద్దీన్ జహంగీర్ ( చీఫ్-ఇన్వెస్టిగేటర్)

డా. డి.కృష్ణరెడ్డి (కో చీఫ్-ఇన్వెస్టిగేటర్)

శ్రీమతి పి.శిరీషా, శ్రీమతి పి.చరిష్మా (ప్రాజెక్ట్ సిబ్బంది)

అలాగే సిబిఐటి యొక్క అండర్‌గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఉన్నారు.

సాంకేతిక విశిష్టత పట్ల నిబద్ధత

ఈ ఘనతతో సిబిఐటి దేశంలోని ప్రముఖ ఐ ఐ టి లు వంటి సంస్థల సరసన పరిశోధన మరియు పరిశ్రమ భాగస్వామ్యంలో తన స్థాయిని నిరూపించింది. అదేవిధంగా, విద్యార్థుల కోసం అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో ప్రత్యేక వి ఎల్ ఎస్ ఐ కోర్సును ప్రవేశపెట్టి, పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలను అందిస్తోంది. ఈ విజయంలో డా. ఏ.డి. శర్మ (ఆర్ అండ్ డి సలహాదారు) మరియు డా. కె. వసంత్ (ఈ సి ఈ విభాగాధిపతి)ల మద్దతు అమూల్యమని సంస్థ పేర్కొంది.

# భవిష్యత్ ఆఘాతము

## -అల్విన్ టాఫ్లర్ నవల ప్రత్యేక కథనం

అల్విన్ టాఫ్లర్ రాసిన ‘ఫ్యూచర్ షాక్’ నవల 1970లో ప్రపంచవ్యాప్తంగా అమ్ముడైంది. ఈ పుస్తకం ఒక కొత్త మరియు కలవరపెట్టే ఆలోచనను వెల్లడించింది: సమాజం మరియు వ్యక్తులు వేగవంతమైన మార్పుల వల్ల పూర్తిగా కుంగిపోగలరు. తన భార్య హెడీ టాఫ్లర్తో కలిసి రాసిన ఈ పుస్తకం, “చాలా తక్కువ సమయంలో చాలా ఎక్కువ మార్పులు” ఎదురైనప్పుడు ప్రజలు అనుభవించే “భగ్నమైన ఒత్తిడి మరియు దిక్కుతోచనితనం”ను వివరించడానికి “ఫ్యూచర్ షాక్” అనే పదాన్ని సృష్టించింది.

టాఫ్లర్ మానవజాతి పారిశ్రామిక యుగం నుండి కొత్త “సూపర్-పారిశ్రామిక” సమాజానికి ఒక సమూలమైన పరివర్తన మధ్యలో ఉందని వాదించారు. ఈ మార్పు చాలా వేగంగా జరుగుతోందని, ఇది విస్తృత సామాజిక మరియు మానసిక విచ్ఛిన్నానికి దారితీస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ వేగవంతమైన మార్పు యొక్క అంశాలను ఆయన మూడు ప్రధాన విభాగాలుగా విభజించారు: తాత్కాలికత, నవీనత, మరియు వైవిధ్యం (డైవర్సిటీ).

తాత్కాలికత:

ఉత్పత్తులు, ఇళ్లు, ఉద్యోగాలు, మరియు మానవ సంబంధాలు కూడా తాత్కాలికంగా మారుతున్న “విసిరివేయబడే సమాజాన్ని” టాఫ్లర్ గమనించారు. శాశ్వతత్వం అనే సంప్రదాయ భావం కనుమరుగవుతోంది, ఇది ప్రజల జీవితాలలో నిరంతర ప్రవాహానికి దారితీస్తోంది.

నవీనత:

కొత్త సాంకేతికతలు, ఉత్పత్తులు మరియు ఆలోచనలు ప్రవేశపెట్టే వేగం పెరుగుతోందని ఆయన హైలైట్ చేశారు. ప్రజలు నిరంతరం అపరిచిత పరిస్థితులు మరియు ఎంపికలతో ఎదురవుతున్నారు, దీనివల్ల వారు అలసిపోయే స్థాయిలో వేగంగా స్వీకరించవలసి వస్తోంది.

వైవిధ్యం:

ఈ పుస్తకం సమాజాన్ని లెక్కలేనన్ని ఉప-సంస్కృతులు మరియు జీవనశైలిలుగా విభజించడాన్ని కూడా విశ్లేషించింది, ఇది విపరీతమైన ఎంపిక మరియు ఏకీకృత సామాజిక గుర్తింపు కోల్పోవడానికి దారితీసింది.

ఈ నిరంతర వేగం సామాజిక సంస్థల మరియు వ్యక్తిగత శ్రేయస్సు యొక్క విచ్ఛిన్నానికి దారితీయగలదని టాఫ్లర్ తన ‘ఫ్యూచర్ షాక్’ లో హెచ్చరించారు. ఒత్తిడి పెరగడం, పరాయీకరణ భావం, మరియు నిలదొక్కుకోలేకపోతున్నారనే ఒక సాధారణ భావన పెరుగుతుందని ఆయన అంచనా వేశారు. ఆయన “సమాచార భారం (ఇన్ఫర్మేషన్ ఓవర్లోడ్)” అనే పదాన్ని కూడా ప్రాచుర్యంలోకి తెచ్చారు, భవిష్యత్తులో డేటా యొక్క విపరీతమైన పరిమాణం ఒత్తిడి మరియు గందరగోళానికి మూలంగా మారుతుందని ఊహించారు.

ప్రచురితమైన 50 సంవత్సరాల తర్వాత కూడా, ఈ పుస్తకం యొక్క ప్రధాన వాదనలు చాలా ముందుచూపుతో కూడినవిగా అనిపిస్తాయి. ఇంటర్నెట్, సోషల్ మీడియా మరియు కృత్రిమ మేధస్సు రాకతో, తాత్కాలికత, నవీనత మరియు సమాచార భారం యొక్క భావనలు మరింత తీవ్రమయ్యాయి. నిరంతర, వేగవంతమైన మార్పుల ప్రపంచంలో జీవించడం వల్ల కలిగే అపారమైన మానవ సవాళ్లను అర్థం చేసుకోవడానికి ‘ఫ్యూచర్ షాక్’ ఫ్యూచరిజం మరియు సోషియాలజీలో ఒక ప్రాథమిక గ్రంథంగా నిలిచిపోయింది.






డా. సాల్మన్ రాజు యార్లగడ్డ,
ఆంగ్ల ఆచార్యులు.
ఆంగ్ల విభాగం
చైతన్య భారతి సాంకేతిక విజ్ఞాన సంస్థ
గండిపేట హైదరాబాద్.

# బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం...

## ఏపీలో పలు జిల్లాలకు వర్ష సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో రాగల 24 గంటల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈ రోజు తీవ్ర అల్పపీడనంగా మారిందని తెలిపింది.అల్పపీడనం ఒడిశా వైపు కదులుతోందని వివరించింది. అల్పపీడనం ప్రభావంతో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి:

కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీఆర్ఎస్ మీద కుట్ర చేస్తున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో కేటీఆర్ సమక్షంలో పినపాక నియోజకవర్గం, మణుగూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ రావు, ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ 21 నెలల పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని అన్నారు.ప్రతి రైతూ అప్పటి రోజులే బాగుండేవని చెబుతున్నారని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా హుస్సేన్ సాగర్ వంటివి రోజుకు రెండు నింపవచ్చని ఆయన అన్నారు. కేసీఆర్ ఆ ప్రయత్నమే చేశారని చెప్పారు. అంతటి గొప్ప కాళేశ్వరం కట్టిన కేసీఆర్‌పై సీబీఐ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ అనేది బీజేపీ జేబు సంస్థ అని రాహుల్ గాంధీ చెబుతుంటే, రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారని విమర్శించారు.తెలంగాణ పచ్చబడుతుంటే కొందరి కళ్లు ఎర్రబడుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుపడుతుంటే, ప్రజలు అనుక్షణం కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటుంటే కొందరికి నచ్చడం లేదని అన్నారు. తెలంగాణలో దరిద్రం తాండవిస్తేనే తమ రాజకీయం సాగుతుందని కొంతమంది భావిస్తున్నారని విమర్శించారు

# హైదరాబాద్ గణేశ్ నిమజ్జనానికి హాజరుకానున్న అమిత్ షా

భాగ్యనగరంలో అత్యంత వైభవంగా జరిగే గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 6న జరిగే ఈ మహా నిమజ్జన కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని వీహెచ్‌పీ తెలంగాణ విభాగం ప్రకటించింది. ఈ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు నగరవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు.సెప్టెంబర్ 6న మధ్యాహ్నం 1.10 గంటలకి ప్రత్యేక విమానంలో అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకుని భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో సమావేశమవుతారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల వరకు భాగ్యనగర్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫొటో ఎగ్జిబిషన్‌ను అమిత్ షా ప్రారంభిస్తారు. కమిటీ సభ్యులతో గ్రూప్ ఫొటో దిగుతారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్ క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం నాలుగు గంటలకు మొజంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుంటారు. అక్కడ గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు గణేశ్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

# కుక్కల గురించేనా మీ బాధ? గాడిదలను పట్టించుకోరా?

వీధి కుక్కల సమస్యపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ, ప్రముఖ నటుడు కమల్ హాసన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కేవలం కుక్కల గురించే ఎందుకు మాట్లాడుతున్నారని, ఒకప్పుడు బరువులు మోసి ఇప్పుడు కనుమరుగైన గాడిదల గురించి ఎవరైనా చింతిస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశానికి సంబంధించి... ఆయన 24 ఏళ్ల క్రితం నటించిన ఓ చిత్రంలోని డైలాగ్ ఇప్పుడు తమిళనాట వైరల్ అవుతుండటం విశేషం.వివరాల్లోకి వెళితే, 2001లో విడుదలైన ‘ఆళవందాన్’ చిత్రంలో కమల్ హాసన్ చెప్పిన ఓ డైలాగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. “నేను పెంచుకున్న కుక్కను నేనెలా చంపగలను? ఒకవేళ దానికి పిచ్చి పడితే మాత్రం చంపాల్సిందే” అనేది ఆ సంభాషణ సారాంశం. వీధి కుక్కల దాడులు, రేబిస్ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో కమల్ ఎప్పుడో ఈ సమస్యను గుర్తించారంటూ నెటిజన్లు ఈ డైలాగ్‌ను షేర్ చేస్తున్నారు.ఈ విషయంపై ఈరోజు చెన్నై విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులు కమల్ హాసన్‌ను ప్రశ్నించారు. దీనిపై ఆయన స్పందిస్తూ, “మనం సాధ్యమైనంత వరకు ప్రతి జంతువునూ కాపాడుకోవాలి. దశాబ్దాల పాటు మనకు సేవ చేసిన గాడిదలు ఇప్పుడు కనిపించడం లేదు. వాటి గురించి ఎవరైనా బాధపడ్డారా? వాటిని రక్షించాలని ఎవరైనా మాట్లాడారా? కేవలం కుక్కల విషయంలోనే ఎందుకు ఇంత చర్చ?” అని అన్నారు.ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో రేబిస్ మరణాలు పెరుగుతున్నాయని వస్తున్న వార్తలతో సుప్రీంకోర్టు ఇటీవల వీధి కుక్కలన్నింటినీ ఎనిమిది వారాల్లోగా షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అయితే, జంతు ప్రేమికుల అభ్యంతరాల నేపథ్యంలో ఆ ఆదేశాలను సవరించింది. రేబిస్ లక్షణాలు, విపరీత ప్రవర్తన ఉన్నవి మినహా మిగతా కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసి, వాటిని ఎక్కడి నుంచి తీసుకొచ్చారో అక్కడే వదిలేయాలని సూచించింది. ఈ పరిణామాల మధ్య కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి

# ఇచ్చిన మాటను నెరవేర్చుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

## - మాట ప్రకారం ఈ ఆటోను అందించిన సీఎం.

కుప్పం,సెప్టెంబర్ 03 రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఈ ఆటో ను అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. మాట ఇచ్చిన ఒక్క రోజులోనే తన మాటను నిలుపుకున్న చంద్రబాబు విషయం సర్వత్ర చర్చనీయాంశమైంది. సోమవారం తన పర్యటనలో భాగంగా రాజంపేట నియోజకవర్గం, బోయినపల్లి లో సుమిత్రమ్మ ఇంటిలోకి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ పరిస్థితులు తెలుసుకొని బాధపడి సహాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ ఆటో కొనిస్తానని ఆమె భర్తకు మాటిచ్చారు. అంతేకాకుండా ఇంటికి కూడా రిపేర్లు చేసి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. దీనిపై తక్షణం స్పందించారు. అంతేకాకుండా మంగళవారం కల్లా ఈ ఆటోను ఆ కుటుంబానికి అందజేశారు. ఒక్క రోజులో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట నిలుపుకోవడం పట్ల ఆ కుటుంబమంతా ఆనందం వ్యక్తం చేస్తోంది. ఈ అంశం అసోసియల్ మీడియాలో వైరల్ అయింది. రాజకీయ నాయకులు ప్రజలను కలుసుకున్నప్పుడు ఎన్నో హామీలు ఇస్తుంటారు. ప్రజలు కూడా చూద్దాంలే అనుకుంటుంటారు. కానీ ఇక్కడ పరిస్థితి వేరు. మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఒక్కరోజులోనే మాటను నిలుపుకున్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే ఎల్ స్వామి దాస్ మాదిగకి రాయలసీమ సేవ రత్న పురస్కారం

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 4 (శుభోదయం న్యూస్) : సామాజిక సేవలో తన వంతు సేవకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్వామి దాసుకు రాయలసీమ సేవా రత్న పురస్కారం అవార్డు వరించింది ఎస్ కే పి డిగ్రీ గుంతకల్ రైల్వే ఎస్పీ శ్రీ రాహుల్ మీనా చేతులు మీదుగా రాయలసీమ సేవా రత్న పురస్కారం అవార్డు ను బుధవారం అందుకోవడం జరిగింది. రాయలసీమ వెనుకబడిన ప్రాంతంలో దళితుల పట్ల అణగారిన వర్గాల అభివృద్ధికై సామాజిక న్యాయం పట్ల అలుపెరుగని పోరాటం సాగిస్తున్న నాయకులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శ హరి ప్రసాద్ యాదవ్ అన్నారు సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్న వారికి సామాజిక న్యాయం పట్ల సమాజంలో విశిష్ట సేవలు అందించిన నాయకులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాయలసీమ సేవా రత్న పురస్కారం అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ మరియు తెలుగు సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు ఉమర్ ఫరూక్ ఖాన్ రచించిన ముస్లిం లెజెండ్స్ పుస్తక పరిచయ వేదిక పుస్తకమును ఈ సభా వేదిక నందు ఆవిష్కరించడం జరిగింది ఈ ఆవిష్కరణ సభలో శ్రీ సాయి డిగ్రీ



కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్, గుంతకల్ కేబీ హాస్పిటల్ డాక్టర్ మంజూర్ గుంతకల్ మండలం ఎంపీడీవో నాగభూషణం సర్పంచ్ జాతీయ అవార్డు గ్రహీత మోనాలిసా వజ్రకరూర్ , దళిత హక్కుల వ్యవస్థాపక అధ్యక్షుడు మడకశిర ఎమ్మార్ హనుమంతు పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సుధాకర్ (పెరవలి) అనంతపురం కెనరా బ్యాంక్ మేనేజర్ గురుమూర్తి , విక్టరీ ఫౌండేషన్ స్కిల్స్ డెవలప్మెంట్ అధ్యక్షులు డాక్టర్ విజయ కుమారి , గుంతకల్ మండల ఎంపీడీవో నాగభూషణం, పోలీస్ డిపార్ట్మెంట్ తమ సేవ అవార్డు గ్రహీత ఓబులేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వజ్రకరూరు బెంజిమెన్ , ఎమ్మార్పీఎస్ గుంతకల్ మండల అధ్యక్షులు చిన్న మాదిగ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ సీనియర్ నాయకులు బాబురావు మాదిగ వీరాంజనేయులు మాదిగ రాంబాబు మాదిగ గోవిందు మాదిగ యూత్ నాయకులు లక్ష్మీ ప్రసాద్ యాదవ్ ప్రకాష్ మంజునాథ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ తనిఖీ

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారు జంగారెడ్డిగూడెం డిఎస్పీ యు. రవిచంద్ర ఆదేశాల మేరకు చింతలపూడి ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సతీష్ జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చింతలపూడి స్టాక్ పాయింట్ వద్ద తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వై. సుబ్బారావు వ్యవసాయాధికారి కె మురళీ కృష్ణ తో కలిసి రైతులకు యూరియా పంపిణీ విధానాన్ని సమీక్షించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, పారదర్శకంగా యూరియా అందజేయబడేలా చర్యలు చేపట్టారు.

ఎస్సై సతీష్ మాట్లాడుతూ %-% రైతులకు ఎరువులు ఎటువంటి అంతరాయం లేకుండా అందించడానికి పోలీసులు ఎల్లప్పుడూ సహకరించనున్నారని, ఎవరికీ ఇబ్బందులు జరగకుండా పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.

## పాలకమండలికి వన్నెతెచ్చేలాపనిచేస్తాం - త్రిసభ్య కమిటీ



బిట్రగుంట, (శుభోదయం న్యూస్):
గతంలోపనిచేసిన పాలకమండళ్లకుభిన్నంగా, రైతులకునిత్యంఅందుబాటులో ఉంటూ,వారిసమస్యలు తమసమస్యలుగాభావించి గౌరవ కావలిశాసనసభ్యులుకావ్యకృష్ణారెడ్డి సూచనలమేరకు పాలకమండలికి వన్నెతెచ్చేలాపనిచేస్తామని నాగులవరం సహకారవ్యవసాయపరపతిసంఘం త్రిసభ్యకమిటీసభ్యులు చిలకపాటివెంకటేశ్వర్లు, లక్కాకులమాధవరావు,వాయిలసుధ అన్నారు.బుధవారం చెంచులక్ష్మీపురంలోని సొసైటీకార్యాలయంలో గౌరవరాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్, కావలిశాసనసభ్యుడు దగ్గుమాటివెంకటకృష్ణారెడ్డి చిత్రపటాలనువారుఆవిష్కరించారు.ఈసందర్భంగా వారుమాట్లాడుతూ వ్యవసాయకుటుంబాలనుండివచ్చిన తమకు రైతులకుసేవచేసేభాగ్యం కలిగించినశాసనసభ్యునికి రుణపడిఉంటామన్నారు. పై కార్యక్రమంలోసోమశిలప్రాజెక్టుకమిటీ మాజీచైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, కావలిఏ.ఎం.సి డైరెక్టర్ గణేశంరమేష్ రెడ్డి, బిజెపినాయకులునూకసానిశ్రీనివాసులు తెలుగుదేశంనాయకులు ఎర్రంవెంకటేశ్వరరెడ్డి, గనిపినేని నాగరాజు,యం.కె.యస్.అధినేతమనోహర్ నాయుడు, మాకా, ఎస్ ఎస్ యాదవ్, తదితరులుపాల్గొన్నారు

# కాసు మహేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**పోలీసులకు పిర్యాదు చేసిన కూటమి నాయకులు**

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి నాయకులు మీడియా సమావేశం నిర్వహించి నిన్న మాచవరం మండలంలో జరిగిన ఒక సభలో మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి మాట్లాడిన మాటలపై నిప్పులు చెరిగారు. మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి మాచవరం మండలంలో ఒక సభలో మాట్లాడుతూ ఇప్పుడు కర్రలతో చెబుతున్నాం రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత కత్తులతో గొడ్డళ్లతో సమాధానం చెబుతాం అని అంటూ వైసిపి కార్యకర్తలను రెచ్చగొడుతూ మాట్లాడటం తన అవివేకానికి అహంకారానికి నిదర్శనమని, గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత యరపతినేని శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలో జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ మహాసభకు అశేషంగా విశేషంగా 30 వేల మంది మహిళలు విచ్చేసి సభను విజయవంతం చేయటం చూసి మతిభ్రమించి మాట్లాడుతున్నారని,
2019-24 వైసీపీ అధికారంలో ఉండి కాసు మహేష్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజవర్గంలో 11 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హత్యగావించబడ్డారు, 8 మంది చిన్నారులు మీ అక్రమ మైనింగ్ దాహానికి క్వారీ గుంతల్లో పడి చనిపోయారు. మీరు పిన్నెల్లి తురకపాలెం లాంటి గ్రామాల్లో 70- 80 మంది కాళ్లు చేతులు విరగొట్టారు. మహిళలపై అత్యాచారాలు జరిపారు ఆస్తులు ధ్వంసం చేశారు ఆస్తులు ఆక్రమించుకున్నారు, అక్రమ మైనింగ్ చేశారు, గురజాల నియోజకవర్గంలో అభివృద్ధి అనే మాట



మరిచిపోయి ఎన్నో అకృత్యాలు చేశారు ఇవన్నీ మర్చిపోయారా కాసు మహేష్ రెడ్డి.
2014-19 తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో యరపతినేని గారు ఎమ్మెల్యే గా వున్నప్పుడు ఒక్క వైసీపీ కార్యకర్త చనిపోలేదు ఎక్కడ దాడులు జరగలేదు . నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి శాంతి బాటలో నడిపారు.
ఈరోజు యరపతినేని గారు ఎమ్మెల్యేగా ఉంటూ 15 నెలల్లోనే నియోజకవర్గం చాలా ప్రశాంతంగా అభివృద్ధి పథంలో దూసుకుని వెళ్తుంది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో వ్యాపారస్తులు గాని రైతాంగం గాని ఉద్యోగస్తులు గాని మహిళలు గాని ప్రశాంతంగా ఉంటున్న సమయంలో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రగల్భాలు పలికిన నీవు మతిభ్రమించి ఇలా రెచ్చగొట్టే మాటలు మాట్లాడితే ఊరుకోము.
2019-24 మధ్య నువ్వు గొడ్డలి చూపించి ఎంతో మందిని చంపితే 2024 పోలింగ్ రోజున ప్రజలు నిన్ను పరిగెత్తించింది గుర్తు చేసుకో, అన్నారు.
అనంతరం పోలీస్ స్టేషన్కు వెళ్లి సీఐకి కంప్లైంట్ ఇస్తూ ప్రశాంతంగా ఉన్న గురజాల నియోజకవర్గంలో ఇలాంటి రెచ్చగొట్టే మాటలు చెప్పి వైషమ్యాలు సృష్టించాలని చూస్తున్న మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరారు.
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురకా వీరాస్వామి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ బాబావలి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ముప్పన వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పణితి రవి, పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, జనసేన మండల కన్వీనర్ కామిశెట్టి రమేష్, జనసేన జిల్లానాయకులు దూదేకుల ఖాసీంసైదా, పిడుగురాళ్ల మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వడ్డవల్లి సర్వేశ్వరరావు, జిల్లా మహిళా కార్యదర్శి పాదర్తి రాజేశ్వరి, పట్టణ మహిళా అధ్యక్షురాలు చల్లగుండ్ల సీత, క్లస్టర్ ఇంచార్జ్ పిల్లి చెన్నారావు, పట్టణ అధికార ప్రతినిధి మందా దేవిడ్,జిల్లా ఉపాధ్యక్షులు మేకల సాంబశివరావు, యడ్లపల్లి శివ, కోట హరి మాట్లాడారు.
ఈ మీడియా సమావేశంలో తెలుగుదేశం జనసేన బిజెపి లకు చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా డివిఎస్ శివరామకృష్ణ నియామకం..



బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేలు అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది డివిఎస్ శివరామకృష్ణ నియమితులయ్యారు ప్రజలకు తనదైన శైలిలో ఉద్దీపరంగా న్యాయ సలహాలు అందిస్తూ సేవలందిస్తున్న ప్రముఖ న్యాయవాదిగా అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు సేవలందించి నేడు అడిషనల్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఎంతో ఆనందంగా మరియు గర్వంగా ఉందని అన్నారు అంతేకాకుండా న్యాయవాది కృష్ణ శ్రీ సాయి వసుధ ట్రస్ట్ కు లీగల్ అడ్వైజర్ గా పనిచేస్తూ తన వంతు సహకారాలను అందిస్తున్న నేపథ్యంలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ చైర్మన్ సౌదరి వెంకట సుబ్బారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో న్యాయవాద వృత్తిలో మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలిపారు.

## కోగిల.సుబ్రహ్మణ్యం సన్మానించిన వున్నం.వాసుదేవ నాయుడు



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల.సుబ్రహ్మణ్యం జన్మదిన సందర్భంగా.. బుధవారం ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం.వాసుదేవనాయుడు వైసీపీ మండల అధ్యక్షుడు కోగిల.సుబ్రహ్మణ్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కండువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ.. కుటుంబం అష్ట ఆయురారోగ్యాలతో శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మ వారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని వారి దీవించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాటు వైసిపి నాయకులు పెరుమాల్ రెడ్డి, సర్పంచ్ నాగేంద్ర,తదితర నాయకులు పాల్గొన్నారు.

# అవసరం ఉన్న ప్రతి రైతుకు యూరియా అందజేత :

## - మండల వ్యవసాయ అధికారి స్వప్నికా రెడ్డి.

నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజ కుమారి గనియా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాకు సెప్టెంబర్ 4 వ తేదీన 2600 టన్నులు, సెప్టెంబర్ 5 వ తేదీన 2600 టన్నులు, సెప్టెంబర్ 10 వ తేదీన 2600 టన్నులు మరియు సెప్టెంబర్ 13 వ తేదీన 1500 టన్నులు అనగా మొత్తంగా 9300 టన్నుల యూరియా జిల్లాకు చేరుతుంది అని గోస్పాడు మండలం పరిధిలోని రైతులకు తెలియజేసిన మండల వ్యవసాయ అధికారి స్వప్నిక రెడ్డి.ఇందులో 6050 టన్నులు మార్క్ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలకు కేటాయించ బడుతుందని మిగితా 3250 టన్నుల యూరియా ప్రైవేట్ డీలర్లకు కేటాయించబడుతుందని తెలియజేసారు.



మార్క్ఫెడ్ ద్వారా జిల్లాలో అవసరమైన రైతుసేవా కేంద్రాలకు యూరియా సరఫరా చేయబడునని ఏ రోజు ఏ రైతు సేవా కేంద్రానికి యూరియా చేరుతుందో ఆ సమాచారన్ని సంబంధిత పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అలాగే రెవిన్యూ శాఖా వారికి మండల వ్యవసాయ అధికారులు తెలియచేసి ఎటువంటి ఆటంకం లేకుండా రైతులకు యూరియా అందజేయాలని ఆదేశించారు.కావున గోస్పాడు మండలంలో యూరియా కొరత లేదని, రైతులు ఎటువంటి ఆందోళన చెండాల్సిన అవసరం లేదని,అవసరమైన గ్రామాలకు సాగైనా విస్తీర్ణం కి అనుగుణంగా యూరియా సరఫరా చేయబడునని తెలియచేసారు.

## దసరా ఉత్సవాలలోని భాగంగా పందిరికి పందిరి పూజ చేసిన......

## ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు..

బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ - శివారెడ్డి (శుభోదయం న్యూస్) : బద్వేల్ పట్టణంలోని స్థానిక అమ్మవారి శాల వీధిలో దసరా పండగ పురస్కరించుకొని ఈరోజు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు , సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో దసరా పుష్కరించుకొని పందిరి కర్ర నాటి, పందిరి కర్ర కు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా ఉత్సవాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా అమ్మవారు ఆశీస్సులతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో భూపాలం నాగరాజు రావు, వైస్ ప్రెసిడెంట్ దరిశ సుబ్బరాజు, యాదర్ల కృష్ణ మురళి, జుట్టూరు నాగరాజు, జాయింట్ సెక్రెటరీ సగళ గోవింద స్వామి, సునీల్ కుమార్, కొండపల్లి సుభాష్ కుమార్, కొప్పూరపు శ్రీనివాసులు, అనుముల శెట్టి సుబ్రహ్మణ్యం, సగళ రాధాకృష్ణ, చందు, దరిశ సుబ్రహ్మణ్యం, లచ్చి, రవి, దేవతి సుబ్బారావు, తులసి సుబ్బారావు శ్రీరాములు కమిటీ సభ్యులు తదుపరులు పాల్గొన్నారు



# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పాముూరు, మండ రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): తెలుగు ప్రజల అభిమాన నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను శీలంవారిపల్లి గ్రామంనకు చెందిన జనసైనికులు మంగళవారం హైదరాబాద్ లోని ఉప్పుగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన సైనికులు కేకును కట్ చేసి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జనసేన ను 2014లో స్థాపించి రాజకీయాల్లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారన్నారు. 2014 ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, తెలుగుదేశం పార్టీకి మద్దతిస్తూ కీలక పాత్ర పోషించారు. 2024 ఎన్నికలు పవన్ కళ్యాణ్ జనసేన, బీజేపీ కూటమిని రూపొందించడంలో కీలకపాత్ర పోషించి కూటమి ఏకంగా 164 సీట్లు గెలుచుకొని వైసీపీ పాలనకు తెరదించిందన్నారు. అసెంబ్లీ గేటు కూడా తాకలేరు అంటూ విమర్శించిన వారి ముందే పవన్ కళ్యాణ్ పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలిచి 100% స్ట్రైక్ రేట్ సాధించారని కొనియాడారు కూటమి ప్రభుత్వం





ఏర్పడిన తర్వాత డిప్యూటీ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు ప్రజల మనోభావాలు, సమస్యలు తనవిగా భావిస్తూ రాజకీయాల్లో అడుగులు వేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో భాగస్వాములవుతూ సంక్షేమ పథకాల్లో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు 2019-2024 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కొంటూ పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజాసేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, నమ్మిన అభిమానులకు, ఆదరించిన ప్రజలకు మేలు చేయాలన్న గొప్ప ఆలోచన అభినందనీయమని తెలిపారు. పవన్ కళ్యాణ్ బర్త్ డే వేడుకలు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, విదేశాల్లో ఉన్న అభిమానులూ ఘనంగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, అలాగే రాబోయే రోజుల్లో ఇంకా మంచి పదవులు అధిరోహించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో జన సైనికులు కొట్టే కృష్ణ, మామిడేల అశోక్, ఇరగని సంతోష్, కొట్టే ముఖేష్, నారాయణ, నున్న సాయి, ఇరగని మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# మాతృభూమికి కళార్చన మూడవరోజు పాటల పోటీల నిర్వహణ.

నంద్యాల రిపోర్టర్/మోహన్ ( శుభోదయం న్యూస్): కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో,నంద్యాల ఐఎంఎ,లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో జరుగుతున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో మంగళవారం సబ్ జూనియర్, జూనియర్ పాఠశాల విద్యార్థులకు, బుధవారం సీనియర్ విభాగంలో శాస్త్రీయ,జానపద, సాధారణ,దేశభక్తి విభాగాలలో సోలో,మరియు బృంద గాన పాటల పోటీలు నిర్వహించారు. చిన్నారులు తమ గాన కళతో మాతృభూమికి స్వరార్చన చేశారు. పాల్గొన్న బాలలందరూ తమ గానంతో ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఉత్తేజపూరితమైన దేశభక్తి పాటలు, చక్కటి గానాలాపనలతో శాస్త్రీయ గీతాలు, పల్లె జీవితాలకు అద్దం పట్టే జానపద పాటలు విశేషంగా అలరించాయి. వాద్య సంగీత పోటీలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సీతమ్మ ,లక్ష్మీ కల్యాణి, వ్యవహరించారు. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేసుల నాగరాజు , కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు నీలకంఠమాచారి, కార్యాలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు పోటీలను పర్యవేక్షించారు.

గురు వారం నిర్వహించే పోటీలు:గురువారం 4 వ తేదీ న నర్సరీ, ఎల్కేజీ ,యూకేజీ బాలలకు ఆంగ్ల రైమ్స్ పోటీలు రామకృష్ణ డిగ్రీ కళాశాల మినీ ఆడిటోరియంలో, సబ్ జూనియర్, జూనియర్ విభాగాలలో తెలుగు పద్య పఠనం పోటీలు ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారు.



# రైతులే ఆర్థిక రంగానికి బలం

**బీమాల భాస్కర్ ముదిరాజ్,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్**

శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): విశ్వంలోని ప్రతీ జీవికి ఆయువును అందిస్తూ, తమ శక్తియుక్తులను ధారపోసి ప్రకృతిని కాపాడుకుంటూ అటు ఆహార ధాన్యాలను, ఇటు వృక్ష సంపదను ఉత్పత్తి చేసే రైతులే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు బలం అని తంగేళ్ళ పాలెం, పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు అమాస రాజశేఖర్ రెడ్డి ని చిత్తూరు లోని వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20000 ఆర్థిక భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు కేంద్రం సాయంతో అన్నదాత సుఖీభవ నిధులు ఒక్కో రైతుకు రూ. 7000 తొలి విడతగా నేడు విడుదల చేయనుండటం రైతులకు భరోసా కలిగించే అంశమని హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జెండా లోనే నాగలి గుర్తును పొందుపరిచారని, మన ప్రతి అజెండా రైతు సంక్షేమమే ధ్యేయంగా ఉంటుందని, అన్నదాత తోనే దేశ ప్రగతి సాధ్యం అని నమ్మిన పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. కాయ కష్టం చేసి పండించిన తమ పంటలను ప్రభుత్వం సేకరించి, వారికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తే, వాటి కోసం రైతులు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితిని గత వైసిపి ప్రభుత్వం తీసుకొని వచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, తొట్టంబేడు మండల యువజన విభాగం అధ్యక్షుడు చంద్రబాబు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ అధికారి చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం

పాముూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం లోని రావిగుంటపల్లి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి టి. అబ్రహం లింకన్ వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా, క్రాప్ ఇన్సూరెన్స్, పంట నమోదు మొదలైన అంశాల గురించి వివరించారు.

జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి. వి. శేషమ్మ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది,జొన్న, మొక్కజొన్న, సజ్జ, రాగి, కొర్ర, పెసర, మినుము, మిరప మొదలగు పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కోత వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు.

అనంతరం వివిధ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పి. బేబీ, వి. ఎ. ఎ. సరస్వతి, రైతు నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల రవాణాకు అడ్డుకట్ట వేయాలని జర్నలిస్టుల వినతి

యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్ ): చికెన్ దుకాణాలలోని వ్యర్థాలను రవాణ చెస్తున్న ముఠాను నివారించాలని యర్రగొండపాలెం నియోజక వర్గ ప్రెస్ క్లబ్ అసోషియెషన్ తరుపున తహాశీల్దారుకు వినతి పత్రాన్ని అందించి ,మరో వినతి పత్రాన్ని పోలీసు స్టెషనులో సిఐ సిహెచ్ ప్రభాకరరావుకు అందించారు, గుంటూరు జిల్లాకు చెందిన వారు ఇక్కడి చికెన్ దుకాణాలలోని వ్యర్థాలను సేకరించి దాన్ని మర యంత్రాల ధ్వారా ధానాగా మార్చి చేపలకు ఆహారంగా ఈ వ్యర్థాలను అందిస్తు, ప్రజల ప్రాణ లకు ముప్పును వాటిల్ల చెస్తున్నా ఈ చికెన్



వ్యర్థాల రవాణాను నిలుపుదల చెయాలని వినతి పత్రంలో పొందుపరిచారు. జర్నలిస్తులుగా ఎన్నో ఎండ్లనుంచి వార్తలను రాసిన వారి మీద ఎలాంటి చర్యలు జరగడం లేదు. అందుకే సామాజీక భాధ్యత వహించి వార్తలకన్న ప్రత్యక్ష నిరసన ధ్వారా అయిన చికేన్ వ్యర్థాల స్మంగ్లింగ్ నిలుపుదలకు అదికారులు చర్యలు గైకొనాలని వినతిపత్రంలో పొందు పరిచారు, ఈ కార్యక్రమంలో ప్రకాశ్,షేక్ షరీఫ్, షేక్ రియాజ్, రమేశ్, లాలు, పొట్టిరవి బొర్రరెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో డయేరియా విలయతాండవం

**మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):నియోజకవర్గంలోని రేణిగుంట మండలం గుత్తివారిపల్లి గ్రామంలో ఇప్పటివరకు 70 మంది గ్రామస్తులకు డయేరియా వ్యాధి వ్యాప్తి చెందింది అందులో ఒకరు మృతి చెందారని కావున బాలాజీ హాస్పిటల్ నందు వైద్యం పొందుతున్న గ్రామస్తులను బుధవారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి స్వయంగా హాస్పటల్ కు విచ్చేసి వారి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ నిర్లక్ష్యం వల్లే డయేరియా వ్యాధి వ్యాప్తి చెందిందని ఆయన ఆరోపించారు. గతంలో మీ ఇంటికే డాక్టర్ వంటి వినూతన కార్యక్రమాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొనసాగించే వాళ్ళని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఇంటికి డాక్టర్, సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆషా వర్కర్లు వారానికి ఒకసారి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ రికార్డులలో ఆరోగ్య సమస్యలను నమోదు చేసేవారని కానీ నేడు ఆంధ్ర రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని ఎక్కడ చూసినా విష జ్వరాలు ఆరోగ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరెడ్డి, సిద్ధగుంట సుధాకర్ రెడ్డి,గంగారి



రమేష్,శ్రీను,ప్రభాకర్,గంగయ్య,గణేష్ రెడ్డి, గుణ శేఖర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,నగేష్,రఫీ ఉల్లా,మంజుల,ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొబైల్ - ఆధార్ క్యాంపులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

అన్నమయ్య జిల్లా,
(శుభోదయం న్యూస్): బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మొబైల్-ఆధార్ క్యాంపులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న మండలాలలో మొబైల్-ఆధార్ క్యాంపులు నిర్వహించబడతాయని, సంబంధిత మండలాల సచివాలయాలలో క్యాంపులు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ క్యాంపులలో ఆధార్ కార్డు లేని వారు నూతన కార్డు కోసం ఎన్రోల్మెంట్, ఆధార్ కార్డులో మార్పులు, బయోమెట్రిక్ అప్డేట్ తదితర సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సేవలను గిరిజన ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. మొబైల్ ఆధార్ క్యాంపును ప్రారంభించిన అనంతరం బొల్లెపల్లి అసిస్టెంట్ అనే పిల్లవాడికి సంబంధించిన ఆధార్ అప్డేట్ చేసి సంబంధిత ఫారంను పిల్లవాడికి జిల్లా కలెక్టర్ అందజేశారు.



# తాటికుంట రిజర్వాయర్లో భార్యాభర్తలు గల్లంతు

గద్వాల్, జిల్లా ప్రతినిధి - రమేష్ (శుభోదయం న్యూస్ ): మల్దకల్ మండలం.పరిధిలోని తాటికుంట గ్రామానికి చెందిన దుబ్బోనీబావి రాముడు అతని భార్య సంధ్య ఇద్దరు మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో తాటికుంట రిజర్వాయర్ కు చేపల వేట కోసం వెళ్లి గల్లంతైన సంగతి తెలిసిందే. అయితే రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు ఆందోళనకు గురయ్యారు. బుధవారం ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి రిజర్వాయర్ దగ్గరికి వెళ్లి స్వయంగా బోటులో వెళ్లి గాలించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు ప్రారంభించాయి..గజ ఈత గాళ్ళతో గాలింపు చేయించి తొందరగా రిజర్వాయర్ లో గల్లంతైన వారిని గుర్తించాలని ఎమ్మెల్యే పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం నుంచి వారికి సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యులకు వారి పిల్లలకు ఆర్థికంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకం అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో తొందరగా గాలించి గల్లంతైన వారిని గుర్తించాలని



సూచించారు. కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ప్రభాకర్ గౌడ్, అజమ్, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో గోడపత్రిక ఆవిష్కరించిన సిఐ వెంకట రాజాగౌడ్

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం నాడు ఫోటో ట్రేడ్ ఎక్స్పో గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈనెల 19, 20, 21 తేదీలలో జరగనున్న ఫోటో ఎక్స్పో వివరాలతో కూడిన గోడపత్రికను రామాయంపేట సీఐ వెంకట రాజాగౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తి అభివృద్ధికి ఇలాంటి ఎక్స్పోలు ఎంతో ఉపయోగకరమని ఫోటోగ్రాఫర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ నాయక్,ఉపాధ్యక్షులు నాని రాజ్కుమార్,కోశాధికారి చిన్న రామకృష్ణ సభ్యులు సంతోష్ రెడ్డి మల్లేశం,సర్దార్ నాయక్, వినోద్ నాయక్,శివా నాయక్ శ్రీకాంత్ శ్యామ్,నరేష్,స్వామి తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుని కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

### -డివిజన్ లోని పలు వినాయక మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలకు హాజరైన మక్కల నర్సింగ్ రావు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్): విఘ్నేశ్వరుని కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, మేడ్చల్, మల్కాజ్ గిరి జిల్లా బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మక్కల నర్సింగ్ రావు గణనాథుడిని కోరారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని, పలు వినాయక మండపాలను, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తనయుడు మంద కార్తీక్ మాదిగ, మక్కల నర్సింగ్ రావు, దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. నిర్వాహకుల ఆహ్వాన మేరకు హాజరైన మక్కల నర్సింగ్ రావు తో పాటు, బిజెపి పార్టీ నాయకులను, నిర్వాకులు శాలువతో ఘనంగా సన్మానం చేశారు. 9వ రోజు నిమజ్జన ఊరేగింపు కార్యక్రమానికి హాజరు కావాలని, మక్కల నర్సింగ్ రావు పార్టీ కార్యాలయానికి నిర్వాహకులు చేరుకోని ఆహ్వానకార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గుండుల్ల జగదీష్ బాబు, వేణుగోపాల్ రెడ్డి, సత్యమూర్తి, కృష్ణమోహన్, శంకర్, వివిధ వినాయక మండపం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

### -బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి రవికుమార్

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3: గణపతి నవరాత్రి ఉత్సవాలను బెల్లంపల్లి సబ్ డివిజన్ వ్యాప్తంగా అనగా ముఖ్యంగా మండలాలలో ప్రశాంత వాతావరణంలో జరగడానికి గణపతి మండపాల కమిటీ సభ్యులు, యువతతో నేరుగా మాట్లాడుతూ పోలీసు ప్రజలసత్సమండాలను మెరుగుపరచడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని పలు ప్రధాన గణపతి మండపాలను ఏసిపి ప్రత్యేకంగా దర్శించి పూజా కార్యక్రమాల నిర్వహించి గణనాథుని సేవలో పాల్గొన్నారు. ముఖ్యంగా బెల్లంపల్లి కేంద్రము, కాసిపేటమండలం, మందమర్రి పట్టణం కేంద్రంలోని ప్రధాన కూడలి, కాలనీలు గణపతి మండపాలలో దర్శించి గణపతి మండప కమిటీ సభ్యులతో నేరుగా మాట్లాడి నిమజ్జనాన్ని కేటాయించిన సమయంలో పూర్తి చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తాండూర్ మండలం, భీమినీ, కన్నేపల్లి, నెన్నెల, కేంద్రంలోని జామా మజీద్ ప్రాంతాన్ని పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. దాదాపు రెండు మండలాలలోని ప్రధానమైన గణపతి మండపాలను దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.నిమర్జనం ఉత్సవాలలో ఎలాంటి డీజే లకు లేజర్ లైట్ లకు, పేపర్ చల్లే యంత్రాలకు అనుమతి లేదని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.



# భారతీయ జనతా పార్టీలో చేరిక

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3: చెన్నూర్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సమక్షంలో... నాగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సల్పాల రమేష్ బీజేపీ పార్టీలో చేరారు, వీరికి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్, వేమనపల్లి మండల ప్రభారీ రాపర్తి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి ఎనుముల వేంకటేష్, కొప్పుల చరణ్ రాజ్, ఉపాధ్యక్షులు ముల్కల సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మడే శ్రీకాంత్,ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కుర్మ లసయ్య, బిజెపి మండల నాయకులు కుబిడే అంజి, కొత్తూరి పోచయ్య, మడే రాహుల్, చౌదరి మధునయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఉదారతను చాటుకున్న గద్వాల రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్

గద్వాల్, జిల్లా ప్రతినిధి - రమేష్ (శుభోదయం న్యూస్): గుంతల మయంగా మారిన గద్వాల టు ఎర్రవల్లి %శ% రోడ్ పుటాన్ పల్లి స్టేజ్ దగ్గర గుంతల మయంగా మారిన రోడ్డు ఇబ్బందులకు గురవుతున్న ద్విచక్ర వాహనాలు మరియు ప్రయాణికులు. అనేకసార్లు అట్టి గుంతలో పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అటుగా వెళుతున్న రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ గుంతల మయంగా మారిన రోడ్డును చూసి వెంటనే స్పందించి గుంతల మయంగా ఉన్న రోడ్డుకి మట్టి వేయించి వాహనదారులము కానీ ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తన సొంత ఖర్చులతో మట్టి వేయించడం జరిగింది మానవతా దృక్పథంతో స్పందించి రోడ్డును బాగు చేయడంతో వాహనదారులు, మరియు ప్రయాణికులు గద్వాల రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ గారికి మరియు వారి సిబ్బంది డ్రైవర్ రాజు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు సెల్యూట్ సిహెచ్ శ్రీకాంత్ గద్వాల రూరల్ ఎస్.ఐ సార్..ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ తో పాటు డ్రైవర్ రాజు ,చంద్రశేఖర్ సిబ్బంది ఉన్నారు.

# గణపయ్య ప్రజలందరిని చల్లగా చూడవయ్యా

### -ముద్దం నరసింహ యాదవ్, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 3: నిమజ్జన వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నిర్వాహకులకు సూచించారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పలు గణనాథుల పూజలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. వివిధ వినాయక మండపం నిర్వాహకులు ముఖ్యఅతిథి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గుత్తి వారి పల్లి బాధితులను పరామర్శించిన బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): రేణిగుంట మండలం గుత్తివారిపల్లి లో కలుషిత నీరు త్రాగడం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, పంచాయతీ అధికారులను వెంటనే గుత్తివారిపల్లె నందు పారిశుద్ధ్యం మరియు త్రాగునీటి వ్యవస్థలను మెరుగుపరచాలని అలానే ఆర్వో ప్లాంట్ వాటర్ ను పరీక్ష చేసి దానికి ప్రత్యామ్నాయ త్రాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అధికారులు, నాయకులు ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించగలరని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.బాధితులను పరామర్శించి నేనున్నానంటూ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ,వార్డుల అభివృద్ధికి సహకరించండి

### -క్లస్టర్ ఇన్చార్జిల సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి




శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): గ్రామ, వార్డుల అభివృద్ధికి సహకరించాలని క్లస్టర్ ఇన్చార్జిల సమావేశంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు.పట్టణంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహం నందు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశమై నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు,గ్రామాలు,వార్డుల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధికి క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పని చేసి ప్రజల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావిళ్ల.మునిరాజనాయుడు,విజయ్ కుమార్, కన్నలి,ప్రతాప్ రెడ్డి, పేట బాలాజీ రెడ్డి, కొన్నలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రోడ్డ ప్రవీణ్



సంగెం, శుభోదయం న్యూస్ :

ఇటీవల జాతీయ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైన్ భాను ఇటీవల వెల్లడించిన సోషల్ మీడియా కోఆర్డినేటర్లలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సంగెం మండలం లోహిత గ్రామానికి చెందిన రోడ్డ ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రోడ్డ ప్రవీణ్ మాట్లాడుతూనా మీద నమ్మకం ఉంచి నాకు పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నుకున్నందుకుగాను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ , పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ లకి కృతజ్ఞతలు తెలిపారు. నా వంతు బాధ్యత గా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రోడ్డ ప్రవీణ్ఇటీవల జాతీయ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైన్ భాను ఇటీవల వెల్లడించినటువంటి సోషల్ మీడియా కోఆర్డినేటర్లలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సంగెం మండలం లోహిత గ్రామానికి చెందిన రోడ్డ ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రోడ్డ ప్రవీణ్ మాట్లాడుతూనా మీద నమ్మకం ఉంచి నాకు పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నుకున్నందుకుగాను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ అన్న, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్న గారికి నా హృదయపూర్వక ధన్యవాదములు. పార్టీ పథకాలను ప్రజలకు చేరవేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారుపార్టీ పథకాలను ప్రజలకు చేరవేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు

# అభివృద్ధిపై కాదు... అవినీతిపై చర్చకు సిద్ధమా..?

## కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్



గద్వాల్, జిల్లా ప్రతినిధి - రమేష్ (శుభోదయం న్యూస్): గద్వాల ప్రజల దృష్టి మళ్లించడానికి అత్తా అల్లుడు కొత్త డ్రామాలకు తెర లేపారు.మామ డైరెక్షన్ లో.. వీరిద్దరూ ఎన్నికల వరకు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను నమ్మిస్తూ మభ్యపెడతారు..ఎన్నికలు రాగానే ఇద్దరు ఒకటై ప్రజలను పిచ్చోళ్లను చేస్తారు, చేస్తున్నారు. ఇది అందరికీ తెలిసిన విషయమే.అంతేకానీ మీరు ఆరోపణలు చేసుకున్నంత మాత్రాన మిమ్ములను నమ్మే స్థితిలో ప్రజలు లేరు.గద్వాలలో మీరు చేసిన అభివృద్ధి తక్కువ, అవినీతి ఎక్కువ. దీనిపై సవాల్ స్వీకరించండి. అవినీతిలో పోటీపడ్డరే తప్ప, అభివృద్ధిలో కాదనే విషయం గుర్తుంచుకోవాలి.మీరు చేసే అక్రమ వ్యాపారాలు గద్వాలకే కాదు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.కల్తీ కల్లు, కంకర, మట్టి, ఇసుక, బియ్యం, కబ్జాలు, సెటిల్ మెంట్లు ఇలా మీరు చేయని దందా లేదు. అక్రమ వ్యాపారాలతో సహజ వనరులను కోళ్లగొట్టి, కోట్లు గడిస్తున్న సంగతి ప్రజలు మర్చిపోలేదు.మీరు ఆడుతున్న డ్రామాలు గత ఎన్నికలలో ప్రజలు గమనించారు కదా... మళ్లిప్పుడు అదే డ్రామాలు ఎందుకు.గద్వాల ఎమ్మెల్యే...అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెప్తున్నాడు. అభివృద్ధి అనేది పార్టీ మారితే జరగదు.మనలో చిత్తశుద్ధి ఉండాలి..అధికారంలో ఉన్న,ప్రతిపక్షంలో ఉన్న అభివృద్ధి సాధిస్తా అనే దృఢ నమ్మకం ఉండాలి.అంతేకానీ ఎక్కడ అధికారం ఉంటే అక్కడకు ఫిరాయించి ప్రజలను వెర్రి వెంగళప్పలను చేస్తున్నారనేది తెలుసుకోవాలి.పార్టీ మారి తప్పు చేశాను, కిరాయి ఇంటికి వచ్చినట్టుంది అనే నీవ్వు త్వరగా ఇల్లు ఖాళీ చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.మీ అత్త అల్లుళ్ళు గద్వాలకు చేసింది ఏమీ లేదు. మీ సొంత సంపాదన కోసమే అహర్నిశలు పాటుపడుతున్నారు. నిజంగా మీరు బహిరంగ చర్చకు సిద్ధమనుకుంటే పాత్రికేయుల మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. దీనికి మీరు సిద్దామా..సవాల్ విసురుతున్నాము...

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, జమ్మిచేడు ఆనంద్,కొండపల్లి రాఘువేంద్ర రెడ్డి,రవీందర్ రెడ్డి,ఆరగిద్ద బాలకృష్ణ నాయుడు,వెంకటేష్ నాయక్,జాంపల్లి కపత్రాల వెంకట్రాములు, వెంకటన్న,అశోక్ సాగర్ తదితరులు ఉన్నారు

# పలువురిని పరామర్శించిన ఎంఎల్ఏ పోచారం అగ్రో చైర్మన్ కాసుల



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూర్ మండల కేంద్రంలో పలువురు ఆత్మీయుల కుటుంబసభ్యులను బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు. బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన మండల నాయకులు దుంపల రాజు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వారి ఇంటికి వెళ్లి దుంపల రాజు ను పరామర్శించారు. బీర్కూర్ మండలానికి చెందినవారి కుటుంబ రావు తల్లి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సందీప్ సోదరుడు,బాన్సువాడ పట్టణ మున్సిపల్ ఉద్యోగి ప్రదీప్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు నెలలుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారం రోజుల క్రితం మరణించారు,ఈరోజు వారి ఇంటికి వెళ్లి సందీప్ ను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు.